అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

మాట్లాడుతున్న శంకరమ్మ

రెబ్బెన, జూలై 24 : అర్హులందరికీ షరతులు లేకుండా పంట రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుందారపు శంకరమ్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆమె మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రుణమాఫీపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత షరతులు పెట్టడం సరికాదన్నారు. రూ.లక్ష రుణాలు మాఫీ జరిగిందని సర్కారు చెప్పడం వరకే కానీ, ఇప్పటి వరకు చాలా మంది రైతులకు మాఫీ కాలేదని తెలిపారు.

'సమస్యలను పరిష్కరిస్తున్నాం'

సభ్యత్వ రసీదు అందజేస్తున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి

దండేపల్లి, జూలై 24 : ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించడంలో పీఆర్టీయూటీఎస్ ముందుంటుందని జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించడంతోనే అర్హులైన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు ఎంఈవో, డీఈవో, జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్ వంటి పోస్టులను ఉద్యోగోన్నతి ద్వారా పొందే అవకాశాలున్నాయన్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు రావనవేణి రవి, మల్యాల మల్లేశ్, కొండు జనార్దన్, అప్పాల మనోహర్, పాత రమేశ్, వరలక్ష్మి, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దొంగల అరెస్ట్

మంచిర్యాల అర్బన్, జూలై 24 : కిటికి ఫ్రేమ్స్ దొంగతనం చేసిన కేసులో మంచిర్యాల వడ్డెర కాలనీకి చెందిన శాత రాజేశ్, ముగ్గురు మైనర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. మంచిర్యాల హైటెక్‌సిటీకి చెందిన రాములు.. స్థానిక విశాల్ మార్ట్ దగ్గరలో నిర్మాణంలో ఉన్న తన ఇంట్లో సుమారు 30 ఇనుప కిటికి ఫ్రేమ్స్‌ను 20వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులకు బుధవారం బెల్లంపల్లి చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పదంగా ఆటోలో వెళుతున్న మంచిర్యాల వడ్డెర కాలనీకి చెందిన శాత రాజేశ్, ముగ్గురు మైనర్లు పట్టుబడ్డారు. వారి నుంచి 21 ఫ్రేమ్స్, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. మిగ తావి అమ్ముకొని, నలుగురు సమానంగా పంచుకున్నారని పేర్కొన్నారు.

మహిళ హత్య

కాసిపేట, జూలై 24 : కాసిపేట మండలం లంబాడితండాకు చెందిన అజ్మీరా నీల(44)ను కుడిమెత అంబారావ్ హత్యచేసినట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అజ్మీరా నీల కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది తన మొదటి భర్త పెళ్లి అయిన ఏడాదికే చనిపోయాడు. రెండో భర్త 15 ఏళ్ల క్రితం చనిపోయాడు. పల్లంగూడకు చెందిన గాండ్ల రవితో సహజీవనం చేస్తున్నది. ఇద్దరూ లంబాడితండాలో ఉంటున్నారు. ఈ క్రమంలో రవి స్నేహితుడు కుడిమెత అంబారావ్.. రవి లేని సమయంలో ఇంటికి వచ్చి, తనతో సహజీవనం చేయాలని బెదిరించే వాడు. బుధవారం కూడా వచ్చి బలవంతం చేయడంతో ప్రతిఘటించి నీలను అంబారావ్ గొంతు నులిచి హత్య చేశాడు. తన అన్నయ్య అజ్మీరా దేవి సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటనాస్థలాన్ని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి పరిశీలించారు.

రెండు లారీలు ఢీ.. ఒకరి మృతి

తాండూర్, జూలై 24 : తాండూర్‌లోని జాతీయ రహదారి పై ఓవర్‌పై మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందినట్లు తాండూర్ ఎస్ఐ సీహెచ్ కిరణ్ కుమార్ తెలిపారు. నాగపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీని తాండూర్ వారసంత సమీపంలో చంద్రాపూర్ నుంచి హైదరాబాద్ బొగ్గు లోడుతో వెళ్తున్న మరో లారీ వెనుక నుంచి అతివేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొగ్గు లారీ క్యాబిన్ నుజ్జునుజ్జయ్యింది. డ్రైవర్ అన్వర్ క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయి అక్కడ కక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By This deed. I, The Under Signed **MOHAMMAD ISMAIL S/o SANAULLA** R/o.H.No:7-97/2,Bhudhanagar,Indervelly,Mdl:Indervelly,Dist:Adilabad T.S. Have Changed My Name to KHAN ISMAIL KHAN to **MOHAMMAD ISMAIL** For All Future Purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

బెల్లంపల్లి : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జన్నారంలో..

లక్షెట్టిపేటలో..

జన నేతకు జన్మదిన శుభాకాంక్షలు

- ఘనంగా కేటీఆర్ బర్త్‌డే వేడుకలు
- కేక్‌లు కట్‌చేసిన నాయకులు, కార్యకర్తలు
- కొన్నిచోట్ల రక్తదాన శిబిరాలు.. మరికొన్ని చోట్ల పండ్ల పంపిణీ

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా, మండల కార్యాలయాల్లో మాజీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కేక్‌లు కట్‌చేశారు. కొన్ని చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. మరికొన్ని చోట్ల దవాఖానల్లో రోగులకు పండ్లు పంచారు. - సీసీసీ నస్పూర్/ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్/లక్షెట్టిపేట/ జన్నారం/బెల్లంపల్లి/రెబ్బెన/జైనూర్/వాంకిడి/కోటపల్లి/కాసిపేట/చెన్నూర్/మందమర్రి/భీమారం

- నస్పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కేటీఆర్‌తోనే హైదరాబాద్ మహానగరంగా అభివృద్ధి చెందిందని దివాకర్‌రావు పేర్కొన్నారు. వేలాది పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్‌కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేశ్, నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పానుగంటి సత్తయ్య, గడ్డం మహిపాల్‌రెడ్డి, శ్రీపతి శ్రీనివాస్, డాక్టర్ రాజారమేశ్, అర్నె సమ్మయ్య, హైమద్, కుర్మిళ్ల మోహన్, గర్శె భీమయ్య, వడ్నూరి రవి, గుమ్మడి శ్రీనివాస్, స్వామిదాస్, రవిగౌడ్, ఎండీ రఫీక్‌ఖాన్, బండారు తిరుపతి, ఆకునూరి సంపత్, పెరుమాళ్ల జనార్దన్, జాడి భానుచందర్, దగ్గుల మధు, కాటం రాజు, చిట్టంపల్లి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. జిల్లా ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు మర్సుకోల సరస్వతి, మాజీ జడ్పీటీసీ కోవ అరుణ, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, పార్టీ మండలాధ్యక్షుడు జాబోరే రవీందర్, టౌన్ అధ్యక్షుడు హైమద్, మాజీ సర్పంచ్ భీమేశ్, ప్యాక్స్ డైరెక్టర్ ఆశన్న, నాయకులు చిలువేరి వెంకటేశ్వరులు, తారిక్, నిస్సార్, ఇర్ఫాన్, రవి, జీవన్, శైలందర్, విమలేష్, కార్తిక్, లలిత, అన్సార్, రాజు, నారాయణ తదితరులున్నారు.
- లక్షెట్టిపేట పట్టణంలోని ఐబీలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య సమక్షంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ చాతరాజు రాజన్న, యూత్ అధ్యక్షుడు అంకతి గంగాధర్, మాజీ సర్పంచ్ మోటపల్కుల శ్రీనివాస్, సత్తయ్య, పెట్టెం తిరుపతి, కాండ్రపు శంకరయ్య, రాందేని తిరుపతి, గోల్కొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.
- జన్నారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. వేడుకల్లో పార్టీ మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, పట్టణాధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, మాజీ సర్పంచ్ జక్కు భూమేశ్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, ఫజల్‌ఖాన్, లెక్కల మల్లయ్య, సీహెచ్ సత్యం, నర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పీపీ నర్సింహారావు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదా శిబిరంలో తపాలాపూర్‌కు చెందిన పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కమ్మల విజయశర్మ రక్తదానం చేశారు.
- బెల్లంపల్లిలోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో పార్టీ పట్టణాధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యుడు షేక్ వాజిద్, సాజిద్, పట్టణ ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎండీ అలీ, మాజీ కౌన్సిలర్ రాములు, వార్డుల అధ్యక్షులు సబ్బని అరుణ్, మద్దెల గోపి, పైడిమల్ల చంద్రశేఖర్, నాయకులు షేక్ సాజిద్, సుందర్ రావు, కాంపల్లి రాజం, బైరం రాజేందర్, శ్రీనివాస్, ప్రకాశ్, ఎండీ ఖలీల్, మీర్జా ఖలీల్, దాగం చరణ్, శంభోది సురేశ్, రంగం మహేశ్ పాల్గొన్నారు. 33వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మడి కృష్ణం రాజు ఆధ్వర్యంలో షంషీర్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక, రామ్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, తదితర సామగ్రి అందజేశారు.
- రెబ్బెన మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షురాలు కుందారపు శంకరమ్మ, మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, మాజీ సర్పంచ్‌లు బుర్స పోశమల్లు, బొమ్మినేని అహల్యాదేవి, మాజీ ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్‌మెంబర్ జౌరొద్దీన్, మాజీ ఉపసర్పంచ్‌లు బొమ్మినేని శ్రీధర్, కొడిపె వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు పల్లె రాజేశ్వర్‌రావు, దుర్గారావు, తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, వినోద్ జైస్వాల్, దుర్గం భరద్వాజ్, మన్నెం పద్మ, రాపర్తి అశోక్, జుమ్మిడి అనందరావు, పార్వతి సాయి, దుర్గం రాజేశ్, గోగర్ల రాజేశ్, ఇంగు మల్లేశ్, తిరుపతి, మురళీ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.
- జైనూర్ మండలంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవరావ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మెస్రం అంబాజీరావ్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కుమ్ర భగవంత్‌రావ్, సర్పంచుల సంఘం మాజీ మండలాధ్యక్షుడు భీంరావ్, మెస్రం సంతోష్, నాయకులు పాల్గొన్నారు.
- వాంకిడి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మండలాధ్యక్షుడు అజయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ బండే తుకారాం, పీఏఎంసీ చైర్మన్ జబోరే పెంటు, మాజీ ఎంపీటీసీ వినోద్, బౌద్ధ విహార్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌లాల్ అశోక్, నాయకులు, కార్యకర్తలు వీవిందర్, అషు తదితరులు పాల్గొన్నారు.
- కోటపల్లి మండలం రాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్.., సర్వాయిపేటలో గుగ్లోత్ బాపు నాయక్, రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- కాసిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాస్‌దేవ్, చింతల భీమయ్య, లంక లక్ష్మణ్, కరీం, అక్కెపల్లి బుగ్గ రాజు, ఉపాధ్యక్షుడు దుర్గం శేఖర్, గంగాధరి రాజేశం.., దేవాపూర్‌లో పార్టీ మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, నాయకులు దండవేణి చందు, కైలాస్.., కొండాపూర్ యాపలో మాజీ సర్పంచులు అజ్మీరా తిరుపతి, కుడ్మెత విజయలక్ష్మి పెంటు, సక్రియా నాయక్, గ్రామాధ్యక్షుడు కంది ధర్మయ్య, పేరం మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్‌లు పొడేటి సుమన్ గౌడ్, ఆడె జనార్దన్, రాజేశ్, నాయకులు మంగ శ్రీకాంత్, భీంరావ్, రంగు రమేశ్, రామన్న, లచ్చన్న, పెంటు రవి, రాజన్న, మధూకర్, ఆనంద్, సాగర్.., మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గనిపై క్యాంటీన్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, నాయకులు ఎట్టం కిషన్, కొత్త పల్లి ఉదయ్, సారంగపాణి, అసనపల్లి వెంకటేశ్, రాజ్‌కుమార్, సందీప్, రాజన్న, సత్యప్రసాద్, వెంకటేశ్ పాల్గొన్నారు.
- చెన్నూర్ పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, తుమ్మ రమేశ్, దోమకొండ అనీల్, కోటపల్లి సింగిల్ విండో వైర్మన్ పెద్దపోలు సాంబగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీలు వెన్నపురెడ్డి బాపురెడ్డి, వాల శ్రీనివాస్‌రావు, నాయకులు పెండ్యాల లక్ష్మణ్, కొండపర్తి వెంకటరాజం, ఆరీఫ్, నెన్నల భీమయ్య, జడల మల్లేశ్, తగరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.
- మందమర్రిలోని టీబీజీకేఎస్, రామకృష్ణాపూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయాల్లో నాయకులు కేక్‌కట్ చేసి, పంపిణీ చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ ఏరియా నాయకులు, పిట్ కార్యదర్శులు, క్యాతనపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, యూత్, విద్యార్థి విభాగాల నాయకులు పాల్గొన్నారు.
- భీమారం మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెబ్బెనలో బీఆర్ఎస్ శ్రేణులు

జైనూర్‌లో కేక్ కట్ చేస్తున్న గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ యాదవరావ్

మందమర్రిలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

ఎడతెరిపి లేని వర్షం

వేమనపల్లి :నీటిలో మునిగిన పంట పొలాలు

వేమనపల్లి/చింతలమానేపల్లి/జైనూర్/కాగజ్‌నగర్/బెల్లంపల్లి/దహెగాం/లక్షెట్టిపేట, జూలై 24 : మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలుచోట్ల వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తున్నది. కాగా, వేమనపల్లి మండలంలో ప్రాణహిత ఉధృతంగా ప్రవహిస్తున్నది. జాజులపేట, కల్లెంపల్లి, ముక్కిడిగూడెం, సుంపుటం, వేమనపల్లి, కల్మలపేట, రాచర్ల, ముల్కలపేట గ్రామాల్లోని పత్తి పంటలు నీటమునిగాయి. చామనపల్లి, బమ్మెన వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ముల్కలపేట రాచర్ల గ్రామల మధ్య అప్రోచ్‌రోడ్డు దెబ్బతినడంతో పోలీసులు రహదారిని మూసివేశారు. నాగారం-మంగెనపల్లి వరకు మట్టి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు దిందా, నాయికపువాడ, శివపెల్లి గ్రామాలు జల దిగ్బంధంలో ఉన్నాయి. దిందా గ్రామస్తులు 5వ రోజూ బాహ్యప్రపంచానికి దూరంగానే ఉన్నారు. బాబాసాగర్ అర్కగూడ ప్రాజెక్టు నిండు కుండలా మారింది. మత్తడి దుంకుతున్నది. బాలాజీ అనుకోడ ఈదుల ఒర్రె లోలెవల్ వంతెనపైకి భారీగా నీరు చేరింది. పోలీసు అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేశారు. దిందా-కేతిని వాగుతో పాటు గూడెం వంతెన వద్ద ప్రాణహితను మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య సందర్శించారు. దిందా గ్రామస్తులతో ఫోన్‌లో మాట్లాడారు. గూడెం-కేతిని మధ్య అటవీ ప్రాంతంలో ప్రధాన రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న భారీ వృక్షాన్ని తొలగించారు. ఆయన వెంట రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు భీంకరి నారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. జైనూర్ మండలంలోని వీకర్‌సెక్షన్ కాలనీలో మెస్రం మాయాబాయికి చెందిన ఇంటిపై భారీవృక్షం పడింది. ఆర్ఐ వాగ్మారే సుధాకర్ పంచనామా నిర్వహించారు. రాష్ట్ర ఐకాసా వర్కింగ్ ప్రెసిడెంట్ కనక యాదవరావ్, నాయకులు సంతోష్ మెస్రం తదితరులున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నీరు ఇండ్లు, రోడ్లపైకి చేరుతున్నది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాపువాడలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధి 10వ వార్డులో రహదారి పక్కన దారి బురదమయంగా మారింది. అధికారులు చర్యలు తీసుకోవాలని, బస్తీవాసులు కోరారు. దహెగాం మండల కేంద్రానికి చెందిన దాసరి ఎల్లమ్మకు చెందిన ఇల్లు మంగళవారం రాత్రి కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. లక్షెట్టిపేట పట్టణంలోని 11వ వార్డులో రోడ్లు బురదమయంగా మారాయని, డ్రైనేజీ దుర్వాసన వస్తున్నదని, పారిశుధ్య పనులు చేపట్టాలని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్‌కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.

బురద రోడ్డుపై నాట్లు వేసి నిరసన

నెన్నెల, జూలై 24 : కుశ్నపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల రోడ్డు చిత్తడిగా మారడంతో బుధవారం స్థానిక మహిళలు బురదలో నిలబడి నాట్లు వేసి, నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు విషయాన్ని ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వర్షం పడిందంటే బురదగామారుతున్నదని, పిల్లలు, వృద్ధులు దిగబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మళ్లీ కొట్టుకుపోయిన రాళ్లవాగు కాజ్‌వే

కొట్టుకుపోయిన రాళ్లవాగు కాజ్‌వే వంతెన

మంచిర్యాలటౌన్, జూలై 24 : మంచిర్యాలలోని రాళ్లవాగుపై నిర్మించిన కాజ్‌వే పై రోడ్డు మళ్లీ కొట్టుకుపోయింది. రెండురోజులుగా మంచిర్యాలలోని బైపాస్‌రోడ్డు, రంగంపేట మధ్య కాజ్‌వేపై నుంచి రాళ్లవాగు ఉధృతంగా ప్రవహించింది. రంగంపేట, అండాళమ్మ కాలనీ, పవర్‌సిటీ ప్రాంతాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. 20 ఏళ్ల కితం నిర్మించిన ఈ కాజ్‌వే భారీ వర్షాల కారణంగా యేటా కొట్టుకు పోతూనే ఉన్నది. ప్రతీసారి మున్సిపాల్ అధికారులు మరమ్మతులు చేపడుతున్నారు. రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా మట్టిని నింపడం, వాహనాలు వెళ్లేలా చర్యలు చేపడుతున్నారు. కానీ, ప్రస్తుతం ఈ వంతెన కొట్టుకుపోయింది. వర్షాలు తగ్గేదాకా మరమ్మతులు చేపట్టే అవకాశాలు లేవు.

హైలెవెల్ వంతెన పూర్తయ్యేనా..

ఇక్కడ శాశ్వత పరిష్కారం చూపాలని గతంలోని కేసీఆర్ ప్రభుత్వం భావించింది. అప్పటి ఎమ్మెల్యే దివాకర్‌రావు రాళ్లవాగుపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి టీఎఫ్ఐడీసీ నుంచి రూ.12 కోట్లు మంజూరయ్యేలా చేయించారు. అప్పటికే ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు శంకుస్థాపన చేశారు. ఇప్పటి వరకు ప్రక్రియ ప్రారంభం కాలేదు. వీలైనంత త్వరగా వంతెన పూర్తిచేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

బాధ్యతల స్వీకరణ

ఆసిఫాబాద్ టౌన్, జూలై 24 : కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టరేట్ పరిపాలనా అధికారిగా మధూకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రఫతుల్లా మంచిర్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. అలాగే సాంఘిక సంక్షేమ గురుకులాల కాళేశ్వరం జోన్ నూతన జోనల్ అధికారిగా అరుణ కుమారి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన స్వరూపా రాణి జోనల్ ఆఫీసర్‌గా ఖమ్మం-భద్రాద్రి జోన్‌కు బదిలీ అయ్యారు.

హాజీపూర్, జూలై 24 : హాజీపూర్ ఎంపీపీ కార్యాలయానికి సూపరింటెండెంట్‌గా వచ్చిన సంగర్సు బాలకృష్ణ, సీనియర్ అస్టిటెంట్ కొండయ్య, జూనియర్ అస్టిటెంట్ అరుణ్, టైపిస్ట్ రాజశ్రీ, కార్యాలయం సుబార్డినేటర్ సుమిత్.. విధుల్లో చేరారు. జిల్లా వ్యాప్తంగా జూనియర్ అస్టిటెంట్ల బదిలీలు జరిగినప్పటికీ వారికి పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించలేదు. వీరిని డిప్యూటేషన్‌పై ఖాళీ ఉన్న చోటుకు బదిలీచేయనున్నట్లు సమాచారం.

స్వదేశీ సాంప్రదాయ ఆటల పోటీలు

కాసిపేట, జూలై 24 : శిక్ష సాప్తాహ్ కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలం దేవాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం 3వ రోజు విద్యార్థులకు వివిధ స్వదేశీ సాంప్రదాయ ఆటలు ఆడించారు. ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు

ఆసిఫాబాద్ టౌన్, జూలై 24 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా వారోత్సవాలను జిల్లా కేంద్రంలో బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లా రవాణా శాఖ అధికారి ఎల్ రామచందర్ ప్రారంభించారు. ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోలో ప్రమాదాల రేటు చాలా తక్కువగా ఉందని, రాబోయే ఏడాదిలో ప్రమాద రహిత డిపోగా మార్చుతామని డీఎం డిపో మేనేజర్ విశ్వనాథ్ తెలిపారు. డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడుపాలని, విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని డీటీవో రామచందర్ సూచించారు. ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌చార్జి సరియా, గ్యారెజ్ ఇన్‌చార్జి ఉదయ్, సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ కోర్సులు ప్రారంభం

మందమర్రి, జూలై 24 : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, కంప్యూటర్(డీసీఏ), స్పోకెన్ ఇంగ్లిష్ తదితర వృత్తి శిక్షణ కోర్సులను బుధవారం సేవా సమితి